# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 163 | శనివారం 14 జూన్ 2026 | పేజీలు : 08 | ధర : ₹ 6.00


### ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు

## రెండు కాంస్య పతకాలు




ముకరంపుర: తెలంగాణ 12వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి ఎస్ ఆర్ అర్ డిగ్రీ కళాశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చిన ఇద్దరు విద్యార్థులను ఘనంగా అభినందించారు. బి.ఎ. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ. విష్ణువర్ధన్ 20,000 మీటర్ల రేస్‌వాక్ విభాగంలో, దుర్గం మాలుపతి 100 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.



ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ నితిన్ పాటిక్, టి. రాజయ్య, టీజీసీబీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. అశోక్ మరియు అధ్యాపక బృందం పతక విజేతలను హృదయపూర్వకంగా అభినందించారు.



## వీడిన వాన గండం..

### టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న టీమిండియా..

### ఓవర్లు కుదించిన అంపైర్లు




భారత్, అఫ్ఘానిస్తాన్ జట్ల మధ్య ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడు మ్యాచ్ వన్డే సిరీస్ ధర్మశాల వేదికగా ఎట్టకేలకు ప్రారంభమైంది. నిన్నటి రాత్రి నుంచి కురుస్తున్న వర్షం వల్ల మ్యాచ్ జరగడంపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న తరుణంలో.. మధ్యాహ్నం వాతావరణం అనుకూలించడంతో టాస్ వేశారు. ఈ మ్యాచ్‌లో భారత తాత్కాలిక కెప్టెన్ శుభమన్ గిల్ టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ఆకాశంలో నల్లటి మేఘాలు కమ్ముకుని ఉన్నందున.. ప్రారంభంలో పిచ్ నుంచి తమ ఫాస్ట్ బౌలర్లకు లభించే స్వింగ్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలనే ప్లాన్‌తో భారత్ బౌలింగ్ తీసుకుంది.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌లో ఓడిన పీవీ సింధు



ఆస్ట్రేలియన్ బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నీలో హైదరాబాదీ ప్లేయర్ పీవీ సింధు నిన్నాళ్ల సెమీఫైనల్లో ఓటమి చవిచూసింది. జపాన్‌కు చెందిన మేటి ప్లేయర్ అకేన్ యమగుచి చేతిలో ఆమె వరుస గేమ్స్‌లో పరాజయం ఎదుర్కొన్నది. 20-22, 12-21 స్కోరుతో యమగుచి విజయం సాధించింది. మూడో నెంబర్ ర్యాంక్‌తో జపనీస్ ప్లేయర్ ఈ టోర్నీలో ఆధార్మ. దాదాపు 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్ ముగిసిపోయింది. సింధు ఓటమితో బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారతీయ క్రీడాకారుల ప్రాతినిధ్యం ముగిసింది.

సింగిల్స్ ఫైనల్లో యమగుచి ప్రత్యర్థి పోర్న్‌పావీ చోయువాంగ్ (థాయ్‌లాండ్)

## 'ఆది' సినిమాకు నాంది పలికింది వద్దే నవీన్ చిత్రమే .. వీవీ వినాయక్




సీనియర్ హీరో వద్దే నవీన్ దాదాపు పదేళ్ల విరామం తర్వాత హీరోగా నటించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. దర్శకుడు కమల్ తేజ్ నార్ల తెరకెక్కించిన ఈ చిత్రంలో రాశీ సింగ్ కథానాయకగా నటించారు. వద్దే క్రియేషన్స్ బ్యానర్‌పై స్వయంగా వద్దే నవీన్ నిర్మించిన ఈ సినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ట్రైలర్ లాంచ్‌కు హాజరైన దర్శకుడు వీవీ వినాయక్

## అఖిల్ 'లెనిన్' వాయిదా.. రేసులోకి సత్యదేవ్ 'రావు బహదూర్'?




ఈ ఏడాది జూన్ నెల టాలీవుడ్ బాక్సాఫీస్‌కు ఎంతో కీలకంగా మారింది. ఒకవైపు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'పెద్ది' సినిమా థియేటర్లలో సందడి చేస్తుండగా.. జూన్ రెండోవారంలో కేవలం చిన్న చిత్రాలే ఉండటంతో 'పెద్ది' బాక్సాఫీస్ రన్ సులువైంది. అయితే జూన్ చివరివారంలో అఖిల్ అక్కినేని నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'లెనిన్' ప్రేక్షకుల ముందుకు వస్తుందని చిత్రబృందం ముందే ప్రకటించింది. కానీ, కొన్ని అనుకోని కారణాల వల్ల ఈ చిత్రం వాయిదాపడినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన కూడా రాబోతుంది.